గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్ సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ .ఎ. శంకర్ నారాయణ

సివిల్ మిస్ లేనియస్ అప్పీలు. నెం.651/2006

-

తీర్పు:(గౌరవ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

వివేకవంతుడైన జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి ఓ.పి. నెంబర్.2/2003 లో తేదీ.27.4.2006 న వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ అప్పీలుదారు-భార్య హిందూ వివాహ చట్టం, 1955,(సంక్లిప్తముగా"చట్టం") లోని సెక్షన్ 28 కింద ఈ అప్పీలు దాఖలు చేసింది.

**2**. ప్రస్తుత అప్పీలుదారు-భార్య 'చట్టం' లోని సెక్షన్ 9 ప్రకారం దాంపత్య హక్కుల పునః స్థాపనం కోరుతూ ఓ.పి.నెం.2/2003 దాఖలు చేసింది. అదే సమయంలో, ప్రతివాది-భార్య తమ వివాహము రద్దు పరచి విడాకులు మంజూరు చేయవలసిందిగా అభ్యర్థిస్తూ'చట్టం' లోని సెక్షన్ 13 (1)(i)(ఐఏ) క్రింద ఓ.పి. నెంబర్ 51/2003 ను దాఖలు చేశాడు.

**3** వివేకవంతుడైన సీనియర్ జడ్జి 27.4.2006న రెండు పిటిషన్ల పైన ఉమ్మడి ఉత్తర్వులు జారీ చేస్తూ దాంపత్య హక్కుల పునః స్థాపనం కోరుతూ అప్పీలుదారు-భార్య దాఖలు చేసిన ఓ.పి. నెం.2/2003 ను కొట్టివేస్తూ, విడాకులు మంజూరు చేయవలసిందిగా అభ్యర్థిస్తూ ప్రతివాది –భర్త దాఖలు చేసిన ఓ.పి.నెం.21/2003 ను అనుమతించారు.

**4.** ట్రయల్ కోర్టులో చట్టంలోని సెక్షన్ 9 కింద, అప్పీలుదారు-భార్య దాఖలు చేసిన పిటిషన్ ఓ.పి. నెం.2/2003 ను కొట్టివేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రస్తుత అప్పీలు దాఖలు చేసింది.

**5.** ఈ రోజు ఈ కేసు విచారణకు వచ్చినప్పుడు అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ ప్రస్తుత అప్పీలుదారు మరియు ప్రతివాదికి జరిగిన వివాహం రద్దు పరచి విడాకులు మంజూరు చేస్తూ ఓ.పి.నెం.51/2003 లో కోర్టు వెలువరించిన ఉత్తర్వులను అప్పీలుదారు-భార్య సవాలు చేయదలచుకోలేరని సముచిత రీతిలో స్పష్టం చేశారు.

విడాకుల డిక్రీ అంతిమముగా మారడంతో, అప్పీలుదారు–భార్య ప్రస్తుత అప్పీలులో అభ్యర్థించిన పరిహారాలకు అర్హురాలు కాదని మా అభిప్రాయం.

6. తదనుసారంగా, సివిల్ మిస్లేనియస్ అప్పీలు కొట్టివేయడమైనది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

7. కొనసాగింపుగా, ఈ అప్పీలులో ఉన్న ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉంటే అవి ముగించడమైనది.

ఆర్.సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

A. శంకరనారాయణ, న్యాయమూర్తి

జూన్ 04,2015.